జగనన్నా.. మా నమ్మకం నువ్వే

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్‌బాబు, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: మన భవిష్యత్ బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్ బాషా అన్నారు. సోమవారం స్థానిక అపూర్వ కళ్యాణ మండపంలో ఉదయం సౌత్ జోన్ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత మార్చి 18వ నుంచి 24వ తేది వరకూ 'జగనన్నే మన భవిష్యత్' పేరుతో మనం ప్రతి ఇంటికీ వెళ్లాలన్నారు. ప్రతి కుటుంబంతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వివరించాలన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్' పేరుతో ముద్రించిన కరపత్రాలను వారికి ఇవ్వడంతోపాటు, గత టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలు గురించి వివరించాలన్నారు. కరపత్రాలు పంపిణీ చేసి, చదువు రాని వారికి చదివి వినిపించాలన్నారు. ఒక క్లస్టర్‌కు 70 ఇళ్లు వస్తాయనుకుంటే ఒక్కో గృహసారథి రోజుకు పది ఇళ్లు చొప్పున ఏడు రోజుల్లో 70 ఇళ్లు పూర్తి చేయాలన్నారు. అలాగే వారి అనుమతితో ఆ ఇంటికి స్టిక్కర్లు అతికించాలని వివరించారు. ప్రభుత్వం ఎంత మంచి చేస్తున్నా ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాయని, అందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఒంటరిగా పోటీ చేసి గెలిచే దమ్ము, ధైర్యం ప్రతిపక్షాల్లో ఏ పార్టీకి లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలేగాక, ఇవ్వని హామీలు కూడా ఇచ్చి, సామాజిక న్యాయం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, కార్పొరేటర్లు కె. బాబు, రామలక్ష్మణ్‌రెడ్డి, శిరీష, పార్టీ నాయకులు ఐస్‌క్రీం రవి, శ్రీరంజన్‌రెడ్డి, మేసా ప్రసాద్, సుబ్బారెడ్డి, డా. సొహైల్, వీరారెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.



గృహసారథులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు

ప్రతిపక్షాల ప్రభావానికి లోనుకావద్దు

ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు వాటి ప్రభావానికి లోనుకావద్దని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక అపూర్వ కళ్యాణ మండపంలో సాయంత్రం ఈస్ట్ జోన్ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారంటే తప్పకుండా చేస్తారన్నారు. ఈ మూడున్నరేళ్లలో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందన్నారు. అతి భయంకరమైన కరోనా మహమ్మారి వల్ల ప్రపంచం అతలాకుతలం అయినప్పటికీ వలంటీర్ వ్యవస్థ కారణంగా మన



గృహసారథులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

రాష్ట్రంలో అతి తక్కువ మరణాలు నమోదయ్యాయని, చాలా తక్కువ వ్యవధిలో కరోనాను అంతం చేయగలిగామన్నారు. అలాగే అంత విపత్తు సంభవించినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎక్కడా ఆపకుండా ప్రజలకు డోర్ డెలివరీ చేశామని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అన్ని పదవుల్లో, పనుల్లో మహిళలకు సమ ప్రాధాన్యం దక్కిందన్నారు. 50 శాతానికి పైగా పదవుల్లో మహిళలే ఉన్నారని, ఇదే నిజమైన మహిళా సాధికారత అన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలందరికీ తెలపాల్సిన బాధ్యత గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. జేసీఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున, కార్పొరేటర్లు ఎం. సుబ్బారెడ్డి, నాగేంద్ర, కె. సూర్యనారాణరావు, షఫీ, కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎండీ జహీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు జయచంద్రారెడ్డి, హాఫీజుల్లా, బండి ప్రసాద్, బాలక్రిష్ణారెడ్డి, సీహెచ్ వినోద్, ఎస్. సుబ్బారెడ్డి, ఆర్‌వీ రమణ, మల్లికార్జున కిరణ్, గంగరాజు, త్యాగరాజు, పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు పోస్టర్ డిజైనింగ్, వ్యాసరచన పోటీలు

కడప కల్చరల్ : భారత జాతీయ కళా వారసత్వ సాంస్కృతిక పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా చాప్టర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ (మెయిన్)హైస్కూలులో నగరానికి చెందిన విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ డిజైనింగ్‌పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా కన్వీనర్ ఎలియాస్‌రెడ్డి, కో కన్వీనర్ పాలెం వేణుగోపాల్ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. నగర పాఠశాలలకు చెందిన 7 నుంచి 9 తరగతుల విద్యార్థులకు ఈ పోటీ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ×నచ్చిన వంటకం –దాని చరిత్ర, పేరు, ప్రాముఖ్యత । లేదా 'నచ్చిన వంటపాత్ర దాని చరిత్ర– ఉపయోగం ' లేదా 'నచ్చిన వంట మనిషి, చరిత్ర, ముఖ్యమైన వంటలు ప్రత్యేకతలు' అంశాలలో ఏదో ఒక అంశంపై ఏ4 సైజు పేపరులో 300 పదాలకు మించకుండా తెలుగు, హిందీ, ఇంగ్లీషు ఏదైనా ఒక భాషలో వ్యాసం రాయాల్సి ఉంటుంది. పై అంశాలలో ఏదైనా ఒక దానిపై ఏ3 సైజ్ డ్రాయింగ్ షీటుపై తగిన శీర్షికను ఉపయోగించి పోస్టర్ డిజైన్ చేయాల్సి ఉంటుంది. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు మున్సిపల్ హైస్కూలు మెయిన్‌లో ఈ పోటీ నిర్వహిస్తారు. వ్యాసానికి అరగంట, పోస్టర్‌కు గంట వ్యవధి ఇస్తారు. గెలుపొందిన 10 మంది జాతీయ విజేతలకు వంద మంది రీజినల్ విజేతలకు ఢిల్లీ ఇంటాక్ బహుమతి, ట్రోఫీ, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. విజేతలకు ఇంటాక్ కేంద్ర శాఖ ఖర్చులతో ఒక ముఖ్య నగరానికి విద్యాయాత్రకు తీసుకు వెళతారు.

రేపు విద్యార్థులకు వక్తృత్వ పోటీ

కడప కల్చరల్ : రాయలసీమకు చెందిన ప్రథమ స్వాతంత్య్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్థంతి సందర్భంగా బుధవారం ఉదయం 8 గంటలకు కడప నగరం రాజీవ్‌మార్గ్‌లోని రెడ్డి సేవా సమితి కార్యాలయంలో వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు లెక్కల కొండారెడ్డి తెలిపారు. నగరానికి చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు స్వాతంత్య్ర సమరంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పాత్ర అంశంపై ఈ పోటీ ఉంటుందని తెలిపారు. ఒక్కో పాఠశాల నుంచి పది మంది పోటీలో పాల్గొనవచ్చన్నారు. ఇంటర్మీడియేట్ విద్యార్థులు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చని ఆయన వివరించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ఉంటాయని తెలిపారు.

'ఆ వ్యాఖ్యలకు చింతిస్తున్నా'

– ప్రభుత్వ ఖాజీ షేక్ మహ్మద్ ఇసాక్ సాహెబ్



మాట్లాడుతున్న షేక్ మహ్మద్ ఇసాక్ సాహెబ్

కడప కార్పొరేషన్: ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషాపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తూ ఆయనను క్షమాపణ కోరుతున్నానని ప్రభుత్వ ఖాజీ షేక్ మహ్మద్ ఇసాక్ సాహెబ్ అన్నారు. సోమవారం సాయంత్రం రవీంద్రనగర్‌లోని రాజ్ కళ్యాణ మండపం ఎదురుగా తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రఖీబ్ షా వలీ దర్గా వివాదానికి సంబంధించి శుక్రవారం.. దర్గా వద్ద మత గురువులను అరెస్ట్ చేస్తున్నారని తెలిసి, అక్కడికి వెళ్లానన్నారు. ఆవేశంలో డిప్యూటీ సీఎం గురించి తప్పుగా వ్యాఖ్యలు చేశానన్నారు. ఇందుకు చాలా విచారిస్తున్నానని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తనను బెదిరించారనడం అబద్ధమన్నారు. మైనార్టీ నాయకులు సజ్జాద్, అతావుల్లా పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

కడప ఎడ్యుకేషన్: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని యూటీఎఫ్ కడప మండల అధ్యక్షుడు ఎంఎస్ అస్లాం అన్నారు. ఫిబ్రవరి 22న ఆయన వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం కాగితాలపెంట జిల్లా పరిషత్తు ఉర్దూ హైస్కూల్లోని విద్యార్థులకు యూటీఎఫ్ కడప మండల అధ్యక్షుడు ఎంఎస్ అస్లాం చేతుల మీదుగా విద్యార్థులకు ప్యాకెట్ సైజ్ ఫొటోలను అందజేశారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం అలీ అక్బర్, ఉపాధ్యాయులు, రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

26న సాహితీ సదస్సు

కడప కల్చరల్ : నెలనెల రాయలసీమ సాహిత్యం కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సాహితీ సదస్సు నిర్వహించనున్నామని బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు ప్రొద్దుటూరుకు చెందిన పుట్టపర్తి సాహితీపీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం 'ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ గానుగపెంట హనుమంతరావు జీవితం–సాహిత్యం' అంశంపై ప్రసంగించనున్నారు.

సీఎంకు ధన్యవాదాలు

కడప రూరల్: ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మొదటిసారిగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ ఐ.శివనాయక్ ధన్యవాదాలు తెలిపారు. గవర్నర్ కోటాలో రాష్ట్రం నుంచి ఈ అవకాశాన్ని కల్పించడం హర్షణీయమన్నారు. ఎస్టీలు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని తెలిపారు.

నీటి కొరత రాకుండా ప్రణాళికలు

కడప కార్పొరేషన్: వేసవి కాలంలో నీటి కొరత రాకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. సోమవారం ఉదయం పాత మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు, ఫిట్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంటు కొరత వల్ల ఏర్పడే సమస్యలను రోజువారీగా పరిశీలించాలని ఆదేశించారు. నీటి పన్ను బకాయిలను పూర్తి స్థాయిలో కట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ట్స్ కళాశాలలో ప్రజలు, విద్యార్థులు వ్యాయామం చేసేందుకు గ్రౌండ్ నందు ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటు చేయాలని కాలేజ్ ప్రిన్సిపల్‌కు సూచించారు. స్వచ్ఛ భారత్ కింద ప్రజలకు టాయ్‌లెట్స్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. సోమవారం ఉదయం కార్పొరేషన్ కార్యాలయంలోని వీసీ హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఇందులో మొత్తం 51 అర్జీలు రాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్లు రాహుల్ మీనా, ప్రశాంత్, సీపీ సంజీవ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, ఎస్ఈ రత్నాల రాజు, ఈఈ నారాయణస్వామి, డీఈలు, ఆర్‌ఓలు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

కడప ఎడ్యుకేషన్: కడప మరియాపురంలోని సెయింట్ జోసెఫ్ బాలుర పాఠశాలలో చదువుతున్న 380 మంది విద్యార్థులకు పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డి చిత్తా దంపతులు ఉచితంగా దుస్తులను అందచేశారు. ఆ సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాద్‌రెడ్డి వీటిని సోమవారం విద్యార్థులకు అందచేసినట్లు హెడ్మాస్టర్ ప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మరియన్న, హెడ్‌మాస్టర్ ప్రసాద్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన దుస్తులతో విద్యార్థులు, కరస్పాండెంట్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

వల్లూరు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డి విజయానికి పార్టీ నేతలు సమిష్టిగా కృషి చేయాలని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి పిలుపునిచ్చారు. కడప పట్టణంలోని వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా వల్లూరు , చింతకొమ్మదిన్నె మండలాలకు చెందిన పార్టీ నేతలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గడువు లోగా ఓటర్ల నమోదును పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఓటరు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. పార్టీ అభ్యర్థి విజయానికి పూర్తి స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. అనంతరం ఎన్నికల ప్రచార కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించి పార్టీ నేతలకు అందచేశారు. వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీలు నరేస్ రామాంజులు రెడ్డి, వెంకట సుబ్బయ్య, పార్టీ నేతలు శివ కుమార్ రెడ్డి, ఇంది రెడ్డి శంకర్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు.



ప్రచార కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

వైవీ రావు మృతి ఈయూకు తీరని లోటు

కడప కోటిరెడ్డిసర్కిల్: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు వైవీ రావు మృతి చెందడం బాధాకరమని ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు కేకే కుమార్, ఏఆర్ మూర్తి తెలిపారు. సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యాలయంలో వైవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు రాము, కార్యదర్శి బాల వెంకటేష్, కోశాధికారి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



వైవీ రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఈయూ నాయకులు

మండలంలో 1515 మంది పట్టభద్రులు

కమలాపురం: కమలాపురం మండలంలో 1515 మంది పట్టభద్రులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారని మండల తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్చి 13న జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి మండలానికి చెందిన 1515 మంది పట్టభద్రులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారని ఆయన అన్నారు. వారు ఓటు వేయడానికి రెండు పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేశామన్నారు. ఐసీడీఎస్ సభా భవనం, భవిత కేంద్రాలను పోలింగ్ స్టేషన్లుగా ఎంపిక చేశామన్నారు. ఆ కేంద్రాల్లో ఓటు వేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ఐసీడీఎస్ సభా భవనంలో 890 మంది పట్టభద్రులు, భవిత కేంద్రంలో 625 మంది పట్ట భద్రులు ఓటు వేస్తారని ఆయన వివరించారు. అలాగే ఐసీడీఎస్ కార్యాలయం గదిలో 59 మంది ఉపాధ్యాయులు ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తహసీల్దార్ వివరించారు.

గంజాయి స్వాధీనం

కడప అర్బన్: కడప నగరంలోని తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో తారకరామనగర్‌లో గంజాయి అమ్ముతున్న పూల రాజేష్ ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ఇంట్లో గంజాయిని నిల్వ వుంచుకుని, బయట రహదారి పక్కన చిన్న,చిన్న పొట్లాలతో వ్యాపారం చేస్తున్నాడన్న సమాచారం రావడంతో సీఐ కె. ఉలసయ్య, సిబ్బంది దాడులు నిర్వహించారు. ఒకటిన్నర కిలోల గంజాయిని సీజ్ చేశారు. నిందితుడు పూల రాజేష్ పరారయ్యాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలియజేశారు.

వ్యక్తిని బెదిరించి రూ. 6 వేలు వసూలు

కడప అర్బన్: కడప నగరంలోని తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న సుధాకర్ అనే వ్యక్తిని, జయకృష్ణ, ఇంకా కొంతమంది బెదిరించి రూ. 6వేలు వసూలు చేశారు. ఈ సంఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై ఆరుగురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తెలియజేశారు.


మహిళల సమస్యలు పరిష్కరించాలి

వీరపునాయునిపల్లె: మహిళల సమస్యలు పరిష్కరించాలని డప్పు కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం మాదిగ అన్నారు. ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం తహసీల్దార్ ఉదయ భారతికి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళలకు అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు చేస్తామన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబంలోని మహిళల పేరుతో 3ఎకరాలు డీకేటీ పట్టాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా కన్వీనర్ ఓబులేసు మాదిగ, మండల అధ్యక్షుడు గంగులయ్య, మండల కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్, గంగాభవాని తదతరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

– సీనియర్ సివిల్ జడ్జి కవిత

చెన్నూరు: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కవిత పేర్కొన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చెన్నూరు మండలంలోని ఎస్టీ కాలనీ, దౌలతాపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కవిత మాట్లాడుతూ సామాజిక న్యాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారిని సంప్రదించవచ్చునన్నారు. అలాగే టెలి లా, టెలి లా యాప్ ద్వారా కేసులు రిజిష్టర్, న్యాయ సహాయం రక్షణ సలహా సంస్థ (ఎల్ఏడీసీఎస్) గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, న్యాయవాది చంద్రకాంతమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కవిత

భక్తిశ్రద్ధలతో హోమాలు

కమలాపురం: మండల పరిధిలోని టి.చదిపిరాళ్లలో వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో గ్రామ ప్రజలు వివిధ రకాల హోమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం మాఘమాస అమావాస్య సందర్భంగా గ్రామ పెద్దలు యలంకూరు రామసుబ్బారెడ్డి, సీతమ్మ దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు రామ కేశవ శర్మ ఆచారత్వమున హోమాలు నిర్వహించారు. గ్రామం నుంచే కాక సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



హోమాలు చేస్తున్న భక్తులు

అసైన్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: జిల్లాలో అసైన్‌మెంట్ కమిటీ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని వైఎస్‌ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదవ విడత భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులను అసైన్‌మెంట్ కమిటీలో సభ్యులుగా చేర్చి పారదర్శకంగా సమావేశాలు నిర్వహించి పేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. సీపీఐ నాయకులు మునెయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండల్లో ఎగిసిపడుతున్న మంటలు

కడప అర్బన్: కడప నగర శివార్లలోని పాలకొండల్లో సోమవారం రాత్రి మంటలు ఎగిసిపడ్డాయి. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారా? ఆ దారిన వెళుతూ సిగరెట్‌గానీ, బీడీ కానీ తాగేసమయంలో అగ్గిపుల్ల గీసి పారేసింటే మంటలు అంటుకున్నాయా అనేది తెలియలేదు. సంఘటన స్థలానికి కడప ఫైర్ స్టేషన్ అధికారులు, సిబ్బందితో పాటు అటవీశాఖ సిబ్బంది వెళ్లారు.



కాలభైరవస్వామికి పూజలు

కడప కల్చరల్ : కడప నగర సమీపంలోని నానాపల్లె వద్దగల కాలభైరవపురం (మగ్దూం సాహెబ్ కొట్టాల)లో సోమవారం శ్రీ కాలభైరవస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆ క్షేత్రంలోని శ్రీ ఇష్ట కామ్యార్థ కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేకంగా కుష్మాండ పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీధరశర్మ ఆధ్వర్యంలో సామూహిక అర్చనలు, దీపారాధన సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించి కుష్మాండ ప్రసాదాన్ని అందజేశారు.

రేపు జాబ్‌మేళా

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఎస్ఎస్ సొల్యూషన్స్, బీఎంఎస్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 22వ తేదిన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎస్ఎస్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి కడప నగరం కో–ఆపరేటివ్ కాలనీ ఎస్‌బీఐ సమీపంలోని ఎస్ఎస్ సొల్యూషన్ ట్రైనింగ్‌సెంటర్‌లో ఈ జాబ్‌మేళా ఉంటుందన్నారు. వివరాలకు 81060 59836, 70954 99870 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

యువత అభివృద్ధే లక్ష్యం

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: యువత అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డీసీసీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఇందిరాభవన్‌లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండి సుమంత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల్లో యువజన కాంగ్రెస్ అతి ప్రధానమైందన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు నూనె పవన్ తేజ, శ్రీనివాసరావు, పీసీసీ డెలిగేట్స్ బండి జకరయ్య, నాయకులు సత్తార్, నజీర్ అహ్మద్ త, చెప్పలి పుల్లయ్య పాల్గొన్నారు.

వెన్నపూస అభ్యర్థిత్వానికి మద్దతివ్వండి



వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాళ్లు

కడప కార్పొరేషన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతివ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సోమవారం నగర మహిళా అధ్యక్షురాలు టీపీ వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో మండిబజార్, పంప్రా కోటేశ్వరమ్మ ఎయిడెడ్ కాలేజ్, నాజ్మల్ అమీన్ స్కూల్, గౌరీ మెమోరియల్ స్కూల్, శంకర్ ఇంగ్లీషు మీడియం స్కూల్, పెద్దదర్గా ఏపీజీబీలలో ప్రచారం చేశారు. పట్టభద్రులంతా వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్. వెంకట్రామిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలూ ముఖ్యమే



విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ రోషన్

కడప ఎడ్యుకేషన్: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ రోషన్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 11,12 తేదీల్లో జిల్లాస్థాయిలో నిర్వహించిన టేక్వాండో చాంపియన్‌షిప్–2023 సౌత్‌జోన్ పోటీలలో కడప గురుకుల విద్యాపీఠ్ హైస్కూల్‌లో 7వ తరగతి విద్యార్థి ఎంసీవీ అభిరామ్‌కు గోల్డ్‌మెడల్, అండర్ 14 పోటీలలో సిల్వర్ మెడల్‌ను సాధించారు. అలాగే సబ్ జూనియర్ బాలికల విభాగంలో 5వ తరగతి విద్యార్థి గాయత్రి సిల్వర్ మెడల్‌ను సాధించింది. ఈ మేరకు సోమవారం వీరిని ఎస్ఐ అభినందించారు. ఏవీఆర్ విద్యాసంస్థల చైర్మెన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వీరకుమారి పాల్గొన్నారు.